## 22 దేవుని ప్రభావ వర్ణన

రా – నాట (చాయః యేసుక్రీస్తు దొరికెనేని) తా – అట

[1]వ్యోమ సింహాసనస్థుఁడ – [2]యుర్వి పాదపీఠస్థుఁడ [3]మామకీన దయా మయుఁడ – మమ్ముఁగావుమో దేవుఁడ ॥వ్యోమ॥

1. [4]అంతరిక్ష లోకదీప – యద్భుతాదృశ్య స్వరూపా = యింత నీ మహిమనోప – నెంతది నా నాల్క చూప ॥వ్యోమ॥
2. గాలి ఱెక్కల పైనెక్కి – గాఢాంధకారమునందు = నేలికవై సంచరించు – నట్టి నిన్ను మ్రొక్కుచుందు ॥వ్యోమ॥
3. నీతి న్యాయ దీర్ఘశాంతా – నిర్మల [5]దయా నితాంతా = ప్రీతినుంచవే [6]శ్రీమంతా – పెద్దఁగా నా కాలమంతా ॥వ్యోమ॥
4. సర్వ భూలోక పూజితా – సత్య సద్గుణ రాజితా = గర్వ దుస్స్వభా [7]వాహితా – కావునన్నీ నాట పితా ॥వ్యోమ॥
5. నమ్మిన యీనన్నుఁ తూల – నాడవు దీనాత్మపాలా = క్రమ్మి నీ ప్రేమతోఁ జాల – బ్రోతువు దయాలా [8]వాలా ॥వ్యోమ॥

– మిక్కిలి సమూయేలు

## 23 దేవుని స్తుతి

రా – ముఖారి (చాయః ఓ మా తండ్రి నీదు నామము) తా – చాపు

ఎటుల నీకు స్తుతు లొనర్తుము – యెహోవ తనయ – యెటుల నీకుఁ నుతు లొనర్తుము = పటుతర పాపంబులనెడి – పంకమందుఁజిక్కి మదిని – దిటముఁ జెడిన మమ్ముఁబ్రోచి – దిక్కుఁజూపినట్టి యేసూ ॥యెటుల॥

1. పాపకూపమందు నుండగాఁ బాపావిమోచ – దాపుఁజేర్చి కాపుఁ జూపితి = శాపగ్రస్తులైన మా – శాపము విముక్తిఁజేయ – నీ పవిత్ర రక్తమే నా – ప్రాపుగా నొసంగితివి ॥యెటుల॥

---

[1]ఆకాశము. [2]భూమి. [3]నాది. [4]ఆకాశము. [5]విస్తార దయగలవాడా. [6]సంపదగలవాడా. [7]పగవాడు. [8]ఉనికిపట్టు.



2. భార భరితమైన యాత్మల – భారమును దీసి – భూరి సౌఖ్యములతో నింపను = భారకుండ – ఘోరమైన శ్రమలనొంది – మరణమొంది తిరిగిలేచి నీవు ధాత్రి – మహిమ నొందినట్టి దేవ ॥యెటుల॥
3. నీతిహీనులమై యుండఁగా – నో కర్త మాదు – భీతులన్నిఁబాపి నీ కృపన్ = నీతి రక్షణవస్త్రములను – భాతిగ ధరింపజేసి – భూతలంబునందు నిన్ను – ఖ్యాతిగ సేవింపఁజేసితి ॥యెటుల॥
4. నిన్నుఁజేరి నిర్భలుండనై – యీ భూమియందు – నిన్నుఁ బోలి నడుచుకొనుటకై = తిన్నని మార్గమును జూపి – అన్ని కీడులను జయింపఁ – బన్నుఁగ విమలాత్మశక్తి – నున్నతముఁగ నిడిన యేసూ ॥యెటుల॥
5. పరమ రాజ్యమందు నిరతము – నీతోడనుండఁ – కరుణతోడ నెంచుకొంటివి = తిరిగి వచ్చి మమ్మును మీ – చిరప్రకాశ పురమునందుఁ – త్వరగఁ జేర్చియందు సుఖము – దిరముగా నొసంగుదేవ ॥యెటుల॥

– మాముదూరి సైమన్

## 24 సర్వము దేవుని సొత్తు

(దావీదు కీర్తన 24)

రా – హరికాంభోజి (చాయః సఖులార సంఘుంపుబడి) తా – ఆది

భూమండలము దాని సం – పూర్ణత యును లోకమును = భూమండల వాసులను – బొల్పార యెహోవావే ॥భూ॥

1. యెహోవ సంద్రము మీఁద – భూమి పునాది వేసె = మహాజలముల మీఁద – మనదేవుఁడది స్థిరపర్చె ॥భూ॥
2. యెహోవ పర్వతమునకు – నెక్కంగఁ బాత్రు డెవఁడు = మహాలయంబునందు – మరి నిల్వ యోగ్యుం డెవఁడు ॥భూ॥
3. అపవిత్ర మనసులేక – కపట ప్రమాణము లేక = సుపవిత్రమౌ చేతులను – శుద్ధాత్మ గల్గినవాఁడే ॥భూ॥
4. ఆలాటి వాఁడు ప్రభుని యాశీర్వచనము నొందు = భూలోకమున రక్షణ దేవుని నీతి మత్త్వముపొందు ॥భూ॥